క్లుప్తంగా

న్యాయవాదుల నిరసన



వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

గోదావరిఖనిటౌన్: జనగామలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితపై అక్కడి పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ గురువారం గోదావరిఖని న్యాయవాదులు విధులు బహిష్కరించి మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం న్యాయవాదులు మున్సిఫ్ కోర్టు నుంచి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, గుర్రం నారాయణ, పులిపాక ప్రవీణ్, గోసిక ప్రకాశ్, లింగస్వామి, సంతోష్, వరలక్ష్మి, చందాల శైలజ, పుర్మ శ్రీనివాస్, పెట్టం శ్రీనివాస్, వేల్పుల మురళీధర్‌యాదవ్, దేశెట్టి అంజయ్య, అరుణ్‌కుమార్, చంద్రశేఖర్, భూమయ్య, నూతి శ్రీనివాస్, సాన మురళి, ఉమర్, చెలికల శ్రీనివాస్, మనోహర్, ప్రసన్న, సుజాత, రేష్మ, దాదా సలాం, సానవాజ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ధర్మారం: సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ప్రభుత్వం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తగిన చికిత్సలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ధర్మారం మండలం పత్తిపాకలో విష జ్వరాలతో బాధపడుతున్న కుటుంబాలను ఆయన గురువారం పరామర్శించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి, నాయకులు కూరపాటి శ్రీనివాస్, కొమురయ్య, లక్ష్మణ్, ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వేయొద్దు



సూచనలు చేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి

సుల్తానాబాద్: డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, గ్లాసులు వేయొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, కమిషనర్ శోభ శంకర్ కోరారు. మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్‌లో గురువారం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య భద్రతపై అవగాహన సదస్సులో భాగంగా ఇంటింటా సందర్శించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తిరుపతి తదితరులు ఉన్నారు.

రేషన్‌షాపుల తనిఖీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం తహసీల్దార్ ఉయ్యాల రమేశ్‌కుమార్ రేషన్‌షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపునకు ఉన్న కార్డులు, కేటాయించిన బియ్యం, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలు నమోదు చేసుకున్నారు. రెవెన్యూ పరిశీలకులు శ్రీధర్, శ్రీమాన్, వీఆర్ఏలు ప్రవీణ్‌కుమార్, నాగేశ్, రాజు ఉన్నారు.

హర్‌ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

పెద్దపల్లిరూరల్: హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాడి సంతోష్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో గురువారం మండల శక్తి కేంద్ర ఇంచార్జీలతో సమావేశమై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు తిరుపతి, రాజేశ్వర్ రావు, సంపత్‌రావు, వేల్పుల రమేశ్, శక్తికేంద్ర ఇన్‌చార్జి గాండ్ల రాజేశం, పోచాలు, ఉపేందర్, సబ్బు మల్లయ్య, ఉమేశ్, వేణు పాల్గొన్నారు.

హమాలీలు, యాజమాన్యానికి కుదిరిన ఒప్పందం

సుల్తానాబాద్: హమాలీ కార్మికులు, ఫెర్టిలైజర్స్ యాజమాన్యం చర్చలు సఫలమై ఒప్పందం కుదిరిందని ఇరువురు అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. మున్సిపల్ పరిధిలోని ఫెర్టిలైజర్స్ షాపులలో(ఎగుమతి, దిగుమతి)పనులు చేసే హమాలీ కార్మికులకు గురువారం నూతన ఒప్పందం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలిపారు. ఈనెల 1వ తేదీ నుంచి 2026 జూలై 31 వరకు అమల్లో ఉంటుందని వివరించారు. కూలి రేట్లు ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో యూనియన్ ప్రతినిధులు కడారి సునీల్, ఫర్టిలైజర్స్ యజమానులు మట్ట శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతిరావు, రవీందర్‌రావు, సిరిపురం రమేశ్, అగారెడ్డి, రాజమౌళి, సదానందం, శ్రీనివాస్, గుర్రం సంతోష్ రెడ్డి, పన్నాల రాజయ్య, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఆరోగ్యసేవలు ఎలా అందుతున్నాయ్

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిరూరల్: 'మహిళలు ఈ కేంద్రానికి వస్తున్నారా.. ఎంతమంది వైద్య సేవలు పొందుతున్నారు' అంటూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆరోగ్య మహిళా కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది నుంచి ఆరా తీశారు. పెద్దపల్లి పట్టణంలోని చీకురాయిక్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా (అర్బన్ హెల్త్‌సెంటర్) కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షల నిర్వహణ, రెఫరల్ కేసులు, ఓపీ తదితర సేవల తీరును వైద్యురాలు స్వప్న నుంచి తెలుసుకున్నారు. మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు చేసి డయాగ్నొస్టిక్ ద్వారా వచ్చిన ఫలితాల ఆధారంగా రోగ నిర్ధారణ జరగాలన్నారు. అందుకవసరమైన సేవలు అందే ఆసుపత్రికి రెఫర్ చేయాలని ఆయన సూచించారు.



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

తహసీల్ కార్యాలయం ప్రారంభించిన కలెక్టర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని అదే ఆవరణలో జెడ్పీ కార్యాలయంగా ఉన్న భవనంలోకి మార్చారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు పలు సూచనలిచ్చారు. ప్రజల సౌకర్యార్థం ఆఫీసును మార్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జిల్లా పరిషత్ కార్యాలయం ఇక నుంచి పూర్తిస్థాయిలో పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించనున్నారు. ఇప్పటివరకు కార్యాలయ సిబ్బంది అక్కడ విధులు నిర్వర్తిస్తుండగా, జెడ్పీ చైర్మన్, సీఈవో తహసీల్దార్ ఆఫీసు ఆవరణలోని భవనంలో ఉండేవారు. జెడ్పీ స్థాయీసంఘ సమావేశాలు మాత్రమే ఇక్కడ జరగ్గా, జెడ్పీ సర్వసభ్య సమావేశాలను ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించేవారు. జెడ్పీటీసీల పదవీకాలం కూడా ముగిసింది. కొత్త సభ్యుల ఎన్నిక తర్వాత కొత్త జిల్లా పరిషత్ కార్యాలయం ఎక్కడ అనే విషయం తేలనుంది.

రైతు రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఓదెల: రైతులకు ఏకకాలంలో రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. గురువారం ఓదెలలో 147 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పంద్రాగస్టు లోపు రుణాలు మాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఓదెల నుంచి పెగడపల్లి వరకు త్వరలో డబుల్ తారురోడ్డు పనులు చేపడుతామని పేర్కొన్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా ఓదెల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పచ్చదనం- స్వచ్ఛదనంపై వ్యాసరచన పోటీలో ప్రతిభచాటిన విద్యార్థినికి బహుమతి అందచేసి అభినందించారు. శ్మశానవాటికలో బోరు మోటార్ పనులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, ఎంపీడీవో తిరుపతి, తహసీల్దార్ యాకన్న, ఎంపీవో షబ్బీర్, ఎంఈవో ఆరెపల్లి రాజన్న పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

వన మహోత్సవం విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమ

మంథని: స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ, కమిషనర్ గుట్టల మల్లికార్జున్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం పాఠశాల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్‌పర్సన్ ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

సుల్తానాబాద్‌రూరల్: మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లీపూర్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం అల్లీపూర్, కనుకుల గ్రామాలను సందర్శించారు. అల్లీపూర్ నుంచి ఓదెల మండలంలోని కొలనూరు వెళ్లే రోడ్డులో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో జరుగుతున్న జ్వరం సర్వేను పరిశీలించారు. కనుకులలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లలో గుంతలు కంకర నింపారు. ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ఉన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

జూలపల్లి: గ్రామాల్లో పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని ఎంపీడీవో పద్మజ సూచించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు అబ్బాపూర్, వెంకట్రావుపల్లె, పెద్దాపూర్ గ్రామాల్లో పారిధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఎంపీవో అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌రూరల్: పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రామగిరి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శైలజారాణి కోరారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నాగెపల్లి, నవాబ్‌పేట, బేగంపేట, ఆదివారంపేట గ్రామాల్లో ఎంపీడీవో పర్యటించారు. ఆదివారంపేటలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఎంపీవో ఉమేశ్, హెల్త్ సూపర్‌వైజర్ సీతారామయ్య, ఏఎన్‌ఎంలు రాజేశ్వరి, శారద, రాణి, కార్యదర్శులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నాటుసారా అమ్మితే కఠిన చర్యలు

సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్: నాటు సారా అమ్మిన వారిపై, తరలించిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు వీణవంక మండలం నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లకు నాటు సారాకు ఉపయోగించే సామగ్రి, పటికను గురువారం టాటా ఏసీ వాహనంలో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిని పట్టుకుని సుల్తానాబాద్ స్టేషన్‌కు తరలించామన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామానికి గంట సారయ్య, బండి అఖిల్ వద్ద నుంచి 100కేజీల బెల్లం, 15లీటర్ల నాటు సారా, 10 కేజీల పటిక ఉందని వెల్లడించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు. దాడుల్లో ఎస్సై రాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నిర్వాహకులతో సమావేశం

మంథని: గ్రామాల్లో కిరాణం షాపు ముసుగులో అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని మంథని సీఐ బి.రాజు పేర్కొన్నారు. మంథని మండలంలోని ఆయా గ్రామాల బెల్టు షాపుల నిర్వాహకులతో సీఐ రాజు, ఎస్ఐ వెంకటకృష్ణ సమావేశం నిర్వహించారు. బెల్టు షాపు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

రామగిరి: మండలంలో ఎవరైనా సరే మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే విక్రయదారుడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మంథని సీఐ బొల్లపల్లి రాజుగౌడ్ అన్నారు. రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కె.సందీప్ కుమార్‌తో కలిసి గురువారం బెల్ట్ షాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జూలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, జీవో 51ను రద్దు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో పద్మజకు వినతిపత్రం అందజేశారు. కార్మికులు సంకెన్ల చంద్రమౌళి, చంద్రయ్య, భాస్కర్, సంపత్, లక్ష్మన్, బాణయ్య, కొండయ్య ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఎలిగేడు: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ కోరారు. మండలంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఒకరోజు సమ్మె చేపట్టారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు తీట్ల శ్రీనివాస్, కె.దేవేందర్, నాయకులు ఇరుగురాల లచ్చయ్య, చంద్రయ్య, నారాయణ, లక్ష్మన్, గ్రామ పంచాయతీల ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **జర్నలిస్ట్ కుటుంబానికి వివేక్ పరామర్శ**

గోదావరిఖని: సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. మధునయ్య కుటుంబాన్ని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పరామర్శించారు. గురువారం స్థానిక హనుమాన్‌నగర్‌లోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే స్థానిక సూర్యనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన కార్మిక నేత కెంగెర్ల మల్లయ్య తల్లి నర్సమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు పి.మల్లికార్జున్, ఎం.రవికుమార్, గడ్డం మధు, మగ్గిడి దీపక్, మల్లేశ్‌యాదవ్, తిప్పారపు మధు, నరేందర్‌రెడ్డి, సంపత్ ఉన్నారు.

- **బాలికలకు స్క్రీనింగ్ పరీక్షలు**

రామగుండం: లింగాపూర్ ఆదర్శ (మోడల్) విద్యాలయంలోని బాలికలకు గురువారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వైరల్ ఫీవర్స్ ఎక్కువగా వస్తుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎండీ.సాదీఖ్‌పాషా తెలిపారు.

- **సెల్‌ఫోన్ అప్పగింత**

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటకు చెందిన తాళ్ల వెంకటేశ్ సెల్‌ఫోన్ కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోయింది. కాగా వెంకటేశ్ సీఈఐఆర్ పోర్టల్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సెల్‌ఫోన్ దొరకడంతో గురువారం ఎస్సై మామిడాల చంద్రశేఖర్ బాధితుడికి అప్పగించారు.

- **పరామర్శ**

గోదావరిఖని: గుండాల జలపాతంలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన విద్యార్థి రిషి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం పరామర్శించారు. ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రమాద తీరును తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

- **ఆర్థికసాయం అందజేత**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణ శివారు చందపల్లికి చెందిన అనూష పెళ్లి కోసం లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి క్లబ్ సభ్యులు గురువారం రూ.14వేల ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి రాంకిషన్, సత్యనారాయణ, కావేటి రాజగోపాల్, తిరుపతి, శంకరయ్య, శ్రీనివాస్, మహేందర్‌రావు ఉన్నారు.

- **రాములపల్లిలో పోచమ్మ బోనాలు**

ఎలిగేడు: మండలంలోని రాములపల్లిలో గురువారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఇంటికో బోనంతో గ్రామంలోని ప్రధాన వీధులగుండా పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు.

- **20ట్రిప్పుల ఇసుక సీజ్**

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని భూపతిపూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసి నిల్వ చేసిన సుమారు 20 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

- **దాడి ఘటనలో కేసు**

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లిలో గురువారం పొత్తుల భూమి విషయమై అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. అన్న జిమ్మిడి రాజ్‌కుమార్‌పై తమ్ముడు జిమ్మిడి మహేందర్ సుత్తెతో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్టీపీసీ ఎస్సై సతీశ్ తెలిపారు.

- **నేడు న్యాయ అవగాహన సదస్సు**

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గిరిజనుల హక్కులు, అమలు, రక్షణ తదితర అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించేందుకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9:30గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు హాజరుకానున్నారు.

- **మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి**

కమాన్‌పూర్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్ర కోర్డినేటర్ దయా అరుణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, మండల సమాఖ్య మీటింగ్, ఆదివరాహ మహిళా టైలరింగ్ నిర్వాహకులతో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సురేశ్ పాల్గొన్నారు.

- **అమరవీరుల స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించండి**

మంథని: మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి చౌరస్తాలో అమరవీరుల స్థూపం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వర్థిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ నాయకులు కోరారు. స్థానిక విద్యార్థి యువత కార్యాలయంలో గురువారం స్థూప నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థూపం నిర్మాణం కోసం మున్సిపాలిటీలో వినతిపత్రం అందించామని తెలిపారు.

- **స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం**

ఫెర్టిలైజర్‌సిటీ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ వ్యవహరించాల్సిన కార్యాచరణపై గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రామగుండం ముఖ్య నేతలతో పార్టీ రాష్ట్ర నాయకుడు దుగ్యాల ప్రదీప్ సమావేశం నిర్వహించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కాజీపేట శివాజీ, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్, రామన్న, కోదాటి ప్రవీణ్, రాజు, శివరాం, శివ, సురేశ్, సురేందర్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

- **వరద బాధితులకు విరాళాల సేకరణ**

గోదావరిఖని: సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నుంచి వయనాడ్ బాధితులకు విరాళాలు సేకరించారు.

రామగుండం: సీఐటీయూ ఆధ్వర్యంలో ఐవోసీఎల్ డిపో అధికారులు డ్రైవర్లు, క్లీనర్ల వద్ద విరాళాలు సేకరించారు.

జ్యోతినగర్: కేరళలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకుందామని సీఐటీయూ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం నిధి సేకరణ ప్రారంభించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ ఏరియాలో గురువారం నిధి సేకరణ కార్యక్రమాన్ని రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ ప్రారంభించారు.



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లిలో సీసీరోడ్డు లేక మట్టిరోడ్డు బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి సీసీరోడ్డు నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

- సతీశ్, ఖాజీపల్లి 39వ డివిజన్, రామగుండం కార్పొరేషన్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 97053 46608

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ శుక్రవారం బల్లార్షా, వరంగల్ వైపు రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు

బల్లార్షా వైపు..

12707 సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.08.29లకు
20803 విశాఖ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం గం.04.33లకు
22631 అనువ్రత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.7.33లకు
22646 అహల్యానగరి ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.10.00లకు

వరంగల్ వైపు..

12511 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.11.18లకు
16094 చెన్నై ఎక్స్‌ప్రెస్ సాయంత్రం గం.03.28లకు
22673 బికనీర్ ఎక్స్‌ప్రెస్ రాత్రి గం.09.00లకు
12772 రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం గం.03.25లకు



కార్మికులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

రామగిరి: సింగరేణి కార్మికులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, రక్షణ సూత్రాలు తప్పకుండా పాటించాలని సౌత్ సెంట్రల్ జోన్ మెకానికల్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సుధీర్ గణపతిరావు ఖైసరే సూచించారు. ఆర్జీ-3 డివిజన్‌లోని ఓసీపీ-2 గనిని గురువారం ఆయన సందర్శించారు. ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం కె.హెచ్.ఎస్.గుప్తా, జీఎం ఎన్.సుధాకర్ రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి గని లోపలికి వెళ్లి యంత్రాల పనితీరు, భద్రత పరికరాల వినియోగాన్ని పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు పాటించాలని సూచించారు. అనంతరం ఓసీపీ-2 గనిలో చేపడుతున్న భద్రతా చర్యలను డీఎంఎస్‌కు జీఎం వివరించారు. ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ప్రాజెక్టు అధికారి కె.రాజేందర్, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్ కె.వి.రామరావు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం ఇస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు

స్వాతంత్య్ర వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

రామగిరి: ఆర్జీ-3 ఏరియాలోని జీఎం కార్యాలయంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలపై గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 గనిలో శుక్రవారం నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారి కె.రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న జీఎం సుధాకర్‌రావు

అధికారికి ఆత్మీయ సన్మానం



సన్మానిస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 పీవోగా విధులు నిర్వహిస్తున్న కె.రాజేందర్‌ను గురువారం జీఎం కార్యాలయంలో జీఎం ఎన్.సుధాకర్‌రావు ఆత్మీయ సన్మానం చేశారు. రాజేందర్ కార్పొరేట్ ప్రాజెక్టు ప్లానింగ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, అధికారులు బి.కర్ణ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్జీ-1 జీఎంగా లలిత్‌కుమార్



గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 జీఎంగా లలిత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జీడీకే-5 ఓసీపీ సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీ పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అధికారులు బైద్య, చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, శివనారాయణ, ఆంజనేయులు, ఆంజనేయప్రసాద్, కిరణ్‌రాజ్‌కుమార్, ధనలక్ష్మీభాయి, వరప్రసాద్, నాగేశ్వరరావు, ఎస్‌వీరావు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులను పట్టించుకోని ఓబీ కంపెనీ

రామగిరి: ఆర్జీ-3 ఏరియాలో సింగరేణి సంస్థ విస్తరణలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులను ఓబీ కంపెనీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్కూరి శ్రీనివాస్ ఆరోపించారు. సెంటనరీకాలనీలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు సింగరేణి సంస్థ ప్రైవేట్ ఓబీ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించాలన్నారు. నాయకులు కందుల రమేశ్, రసమల్ల రమేశ్, రంగం మధు, తాళ్ల రాజయ్య, కృష్ణ, నరేశ్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముల్కూరి శ్రీనివాస్

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు ఉపాధిహామీ 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ రావు తెలిపారు. అధికారులు, ఉపాధి సిబ్బంది హాజరుకావాలని సూచించారు.